వాసుదేవశాస్త్రి, ఆ

గౌళిశాస్త్రము

చెన్నపురి, 1914

Record no. 233

Vāsudēvaśāstri, Ā

Gauḷiśāstramu

Cennapuri, 1914

Record no. 233

Bibliographic Record Target

వాసుదేవశాస్త్రి, ఆ.

గౌళిశాస్త్రము / ఆ. వాసుదేవశాస్త్రి.- చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్సు, 1914.

36, 12 p. ;12 cm.

Library's copy lacks title page and p.1-2.

Record no. 233

Vāsudēvaśāstri, Ā.

Gauḷiśāstramu / Ā. Vāsudēvaśāstri.- Cennapuri : Vāviḷla Rāmasvāmiśāstrulu aṃḍ Sansu, 1914.

36, 12 p. ;12 cm.

Library's copy lacks title page and p.1-2.

Record no. 233

శ్రీ ర స్తు.

గౌ ళి శా స్త్ర ము.

ఉ. శ్రీపరమేశ్వరా! సకలజీవదయాపర నీలకంధరా
నీపటువాక్యబోధనల నే:సకలంబు నెఱింగి తైన గౌ
ళీపతనాఖ్యశాస్త్రము లలిం గృపఁజెప్పుమటంచు వేడ్కమై
దాపలఁ జేరి వేఁడు పియఁదద్దయుఁ గాంచివచించెనిట్లయుర్వీ.

ఒకదినంబున శివుని పార్వతీదేవి గౌళిశాస్త్రముఁజెప్పుమని కోరెను. అప్పుడు శివుఁడు పార్వతీ! సావధానవై వినుము. గౌళిశాస్త్రంబు పరమరహస్యంబు. తచ్ఛాస్త్రంబు లోకులకు నత్యంతోపకారంబు. ఈ శాస్త్రంబు రెండు తెఱంగులుగలది. (1) గౌళిపతనఫలము. (2) గౌళిపల్కులఫలము. మొట్టమొదట గౌళిపతనఫలమును విశదీకరింతునదెట్లనఁగ:—

1. తలయందుఁగాని, జుట్టుమీఁదఁగాని, బల్లిపడినట్టులయినఁ, గలహముగల్గి కార్యజయంబును, తత్కార్యమువలనఁ బరమసౌఖ్యంబునుగల్గును. కుడిచెంపఁమీఁదఁబడినచో మిత్రులను గౌరవింతురు, ఎడమచెంపనుబడినేని తలఁచినకార్యమగును, జుట్టుముడిపైనంబడినపక్షంబునవ్యాధిగల్గును, నడినెత్తియందుఁ బడిన మరణసంకటమగు కార్యముసంభవించును, ముఖంబునం బడినఁ బ్రయత్నకార్యమూలకంబుగ ధనలాభముగల్గును, కనుబొమలయందుఁబడినచో ధనవ్యయమగును.

2. గౌళి కనుబొమలనడుమఁబడినేని ధనలాభముగల్గును, కుడికంటఁ బడినచోఁ గష్టముకల్గును, ఎడమకంటఁ బడినచో శుభముకల్గును, లలాటంబునంబడిన బంధుసన్మానముగల్గును, నాసికమునందు నాలస్యంబుగసౌఖ్యంబుగల్గును, నాసికాగ్రమునందుఁ బడిన వివిధకష్టంబులుగల్గును, కుడిచెవియందుఁ బడెనేని

దుఃఖముగల్గును, ఎడమచెవియందుఁ బడినచో లాభము గల్గును.

3. నడిమిచెంపఁ బడినేని మంచి యన్నముకల్గును, క్రింది పెదవియందుఁ బడినచో ధనలాభముగల్గును, పైఁబెదవి యందుఁ బడిన పక్షమునఁ గలహముగల్గును, రెండుపెదవులు చేరియుండఁగఁ బడినేని మృత్యువుగల్గును, గడ్డముపైఁబడిన పక్షంబున గొప్పవారితోఁ గలహముగల్గును, కంఠమునందుఁ బడినచో స్నేహితులువత్తురు, మెడవెనుకటి భాగంబునఁ బడిన పక్షంబున శత్రుభయముకల్గును.

4. ఎడమ మూపునందుఁ బడెనేని జయముకల్గును, కుడి మూపునంబడిన రాజభయముగల్గును, హస్తమునందుఁబడిన ద్రవ్యనష్టమగును, చేతిమణికట్టునఁబడిన భూషణలాభముగల్గును, మీఁజేతఁబడిన ధనహానియగును, వ్రేళ్లపైఁబడిన స్నేహితులు వత్తురు, గోళ్లయందుఁ బడిన ధనవ్యయమగును, అరచేతఁబడినచో సౌఖ్యముకల్గును. పిడికిటంబడిన బంధకమగును.

5. పిఱుదుపైఁబడిన నేదేని సమాచారము వచ్చును, ప్రక్కఁబడెనేని బంధుదర్శనమగును, కడుపుమీఁదఁ బడిన ధనలాభ మగును, ఱొమ్ముపైఁబడిన నత్యంతసౌఖ్యము గల్గును, స్తనంబులంబడిన పక్షంబున నధికలాభము కల్గును, నాభి

యందుఁ బడిన స్త్రీసుఖము గల్గును, కుడిభుజముపైఁ బడెనేని సంకటముగల్గును, ఎడమ భుజముమీఁదంబడిన జనులు గౌర వింతురు.

6. ముంజేతియందుఁ బడిన భార్యతోఁ గలహముగల్గును, లేక అన్యస్త్రీకలహము సంభవించును, మీఁజేతఁ బడినను, వ్రేళ్లపైఁబడినను, గోళ్లకొనలయందుఁ బడినను ధనవస్త్రాభరణ నష్టంబుగల్గును, మొలమీఁదఁబడిన వస్త్రలాభము గల్గును, మోచేతంబడిన సుఖదుఃఖ మిశ్రంబును, బాహుల నడుమ జయంబును గల్గును.

7. గుహ్యమునంబడినచో మరణముగల్గును, తొడలపైఁ బడిన వస్త్రాభరణ నష్టముగల్గును, పిరుదుల క్రిందిభాగంబునం బడిన ధననాశమగును, నోటఁబడినచో రోగప్రాప్తియగును, మీఁగాలయందుఁ బడిన బంధనమగును, మెడిమలపైఁబడిన స్త్రీ రోగముగల్గును, కాలిపిక్కలయందుఁబడినఁ బ్రయాణ మొనగూడును, పాదములయందుఁ గష్టముప్రాప్తించును.

8. పాదములవెనుకటిభాగానఁబడిన సుఖముగల్గును, కాలి వ్రేళ్లయందుఁబడిన పుత్త్రపీడగల్గును, కాళ్లగోళ్లయందుఁబడిన చోఁ బహుహానిధనహానియగును, అరకాలియందుఁబడిన శత్రు నాశమగును.

9. బల్లిపాన్పుపైనుండినట్టును, పైనుండిపడినట్టును గన్పట్టినచో శుభఫలముగల్గిపిదపకష్టములుగల్గును, తాఁగూర్చుండునాసనమునందుఁ బడినట్లు చూచినచో శుభాశుభఫలములుగల్గును.

10 త్రోవనడచుసమయానఁ జెట్టుపైనుండిపడినచో శత్రువులకుజయముగల్గును, అన్నముతినుచుండఁగా నన్నములోఁబడినచో బంధుమిత్రజనసన్మానముగల్గును, మఱియట్టియన్నమువిడిచిపెట్టవలయును, అన్నముభుజించుపాత్రలయందుఁబడినపక్షంబున దుఃఖంబును రోగంబును గల్గును.

11. వంటచేయునిప్పులో గౌళిపడఁగాఁ జూచినట్లయిన కళత్రమునకుజాడ్యముగల్గిహానియగును, దేవాలయములకుఁబోవుచుండనచ్చటనుండి బల్లిపడిననొకసభాధ్యక్షుఁడగును. బల్లులొకదానితోనొకటి పెనుఁగులాడుచు నిద్దఱుమాటలాడుచుండఁగా వారినడుమఁబడెనేని ఆయింట దుఃఖముగల్గి కొన్నాళ్లకు సుఖమునుగల్గును.

12. బల్లిపడునపుడు దీపమారిపోయెనేని, ఆయిల్లుపాడుపడును, దీపమువెల్గుచుండఁగా నాదీపతైలంబునఁబడిచనిపోయినపక్షంబున నాయింటమూఁడునెలలకుఁ బీనుఁగవెడలును, తాఁ గట్టుకొనికప్పుకొనియుండువస్త్రంబు పైఁబడిన మానహానికల్గు

ను, తాఁబట్టినయాయుధమునందుఁబడినచో యుద్ధముగల్గి శత్రు నాశమగును.

13. తనవాహన శకటంబులయందుఁ చాఁ జూచునపుడు బల్లిపడినచో నెందేని పైనమును కార్యజయమునుగల్గును, ఎందేని బల్లియుండి మనుష్యుల దేహమునకుఁ దాఁకినచో నాత్తక్షణము సచేలస్నానము చేయుటమంచిది, లేనిచో మూఁడునెలలకు రోగముప్రాప్తించును, కాఁబట్టి స్నానముచేసి పంచగవ్యము చేయించుకొనవలయును. అశక్తతనుండినపక్షంబునఁ దైలమున ముఖంబు చూచుకొని పాదప్రక్షాళనము చేసుకొనుట శుభమగును.

స్త్రీలకుఁ దమయంగంబుల బల్లిపడినందులకు ఫలము.

1. శిరమునందు బల్లిపడినేని సంపదకల్గును, నడినెత్తిపైఁ బడినచో మరణసంకటము గల్గును, కొప్పుపైఁబడిన వ్యాధి కల్గును, కొనవెండ్రుకలపైఁ బడిన మానహానియగును, గొంతుమీఁదఁ బడిన కలహమువాటిల్లును, నొసటిపైఁబడిన ధననాశమగును, ఎడమ చెంపపైఁబడిన భర్తకుఁ గీడుకల్గును, కుడి చెంపంబడినఁ దనబంధువులువత్తురు.

2. ఎడమచెవిమీఁదఁబడిన దీర్ఘాయుస్సు కల్గును, కుడి చెవిమీఁదఁ బడిన ధనలాభము గల్గును, ఎడమకంటఁ బడిన భర్తప్రియము, ముక్కుపైఁ బడినచో రోగము గల్గును, పైపెదవియందుఁ బడినఁ గలహమగును, క్రిందిపెదవిపైఁబడిన ధనలాభము, రెండుపెదవులనడుమ పండ్లఁబడినచోఁ గష్టముసంభవించును.

3. గడ్డముమీఁదఁబడినం గలహము, మొగంబునంబడిన మృష్టాన్నభోజనముకల్గును, కంఠంబునంబడిన వస్త్రభూషణాదులు లభించును, బాహుమూలంబులంబడినచో సౌఖ్యముగలుగును, వెనుకమెడపైఁబడిన బంధుదర్శనమగును, ప్రక్కఁగఁబడిన బంధుదర్శనమగును, భుజంబులపైఁబడినఁగామసుఖంబుగల్గును, వీపునంబడినమరణవార్తకల్గి వెన్నడిశుభముకల్గును, బాహువులంబడిన రత్నాలభూషణములు లభించును.

4. హస్తంబులంబడిన ద్రవ్యహానియగును. కుడిచేతఁబడిన లాభముకల్గును, ఎడమచేతఁబడినమనస్తాపముకల్గును, అరచేతఁబడినచోసుఖమువాటిల్లును, ముంజేతఁబడినసత్యంతలాభముకల్గును, వ్రేళ్లపైఁబడిన భూషణములుసంప్రాప్తించును, నఖంబులంబడినఁ గలహముకల్గును, మీఁజేతఁబడిన మనశ్చింతకల్గును, స్తనంబులంబడిన నధికదుఃఖము సంభవించును, వక్షంబునం

బడిన నత్యంతసుఖంబును బుత్త్రిలాభంబునుగల్గును, కడుపు పైఁబడినఁ బుత్త్రీపుత్త్రివివాహాదులు జరుగును, లేక పుత్త్రి జననమగును. బొడ్డుపైఁబడినచోఁ గీర్తికల్గును, మరునింటం బడిన కష్టమును, నడుమునంబడిన వస్త్రలాభంబును, ముఖమునందుఁబడిన వ్యాధియుఁగల్గును.

౬. మెడయందుఁబడిన నాభరణలాభంబును, పిక్కలయందుఁబడిన బంధుదర్శనంబును, మోకాళ్లయందుఁ బడిన బాధనంబును, చీలమండలమీఁదఁబడిన కష్టంబును, ఎడమకాలియందుఁబడినప్రయాణంబును, కుడికాలియందుఁబడిన శత్రునాశనమును, కాలివ్రేళ్లంబడిన పుత్త్రిలాభంబును, కాలిగోళ్లను బడిన ధనలాభము ధాన్యలాభమును గల్గును.

గౌళిపతనదిక్ఫలము.

తూర్పున బల్లిపడినచోఁ దలఁచినకార్య మాలస్యముగ ననుకూలంబగును, అగ్నిమూలంబడినేని నిప్పు భయము గల్గును, దక్షిణముగఁ బడిన మృత్యు సంకటము గల్గును, నిఋరుతిమూలంబడిన జగడముకల్గును, పడమటదిశం బడిన ధనలాభముగల్గును, వాయువ్యమూలంబడిన వ్యాధి వాటిల్లును, ఉత్తరపుదిశం బడిన గౌరవముగల్గును, ఈశాన్య దిశంబడిన కార్యసంసిద్ధియగును.

గౌళిపతనతిథిఫలము.

పాడ్యమినాఁడు జనానుకూల్యము, విదియనాఁడు రాజ్యలాభము, తృతీయ తిథినాఁడు వ్యాపారలాభమును, చవితినాఁడు రోగంబును, పంచమి-షష్ఠి-సప్తమి తిథులయందు ధనలాభమును, ధాన్యలాభమును, అష్టమి - నవమి - దశమి తిథులయందు సంకటంబును, ఏకాదశినాఁడు పుత్త్రపశుధనలాభమును, త్రయోదశినాఁడు కష్టము, చతుర్దశినాఁడు ధనహానియును, పౌర్ణమి అమావాస్య తిథులయందు బంధుధనపశునాశమును గల్గును.

గౌళిపతన వారఫలము.

సోమ - బుధ - గురు శుక్రవారంబులయందు బల్లిపడిన పక్షంబున ధనధాన్యబంధు లాభంబును, ఆదిత్య-మంగళ-శని వారంబులంబడినచో ధనక్షయమగును.

గౌళిపతన నక్షత్రఫలము.

అశ్వినియందు బల్లిపడినచో నాయుస్సును, భరణియందు రోగంబును, కృత్తికయందు ధనహానియు, రోహిణి-మృగశిర - పునర్వసులయందు ధనలాభమును, ఆరుద్ర - ఆశ్లేష-పుబ్బలయందు మృత్యుభయంబును, పుష్యమి-మఖలయందు క్షేమంబును, ఉత్తర-హస్త-చిత్త-స్వాతీ నక్షత్రములయందు

శుభఫలమును, విశాఖయందుఁ గష్టమును, అనూరాధయందు రాజసన్మానాది గౌరవమును, జ్యేష్ఠయందు మరణసంకటంబును, మూలయందు సౌఖ్యంబును, పూర్వాషాఢయందు మృత్యుభయంబును, ఉత్తరాషాఢయందు క్షేమంబును, శ్రవణమున భూధాన్యలాభమును, ధనిష్ఠయందు ధనహానియును, శతభిషయందు సౌఖ్యంబును, పూర్వాభాద్రయందు శుభంబును, ఉత్తరాభాద్రయందు దేవతారాధనాది సత్కార్యమును, రేవతియందు భూప్రాప్తియునగును.

గౌళిపతనలగ్నఫలము.

మేష వృషభలగ్నములయందు బల్లిపడినచో వ్యాపారాదులచే ధనలాభము, మిధునలగ్నమునఁబుత్రిజనించును, కటకలగ్నమున ధాన్యలాభమును, సింహలగ్నమునఁ బుత్త్రిజననమును, కన్యాలగ్నమునందు ధనహానియును, తులావృశ్చికంబులయందు వస్త్రభూషణలాభమును, ధనుర్లగ్నమున రాజసన్మానమును, మకరలగ్నమున పశుధనలాభమును, కుంభలగ్నమున మానహానియును, మీనలగ్నంబునఁ గుటుంబవృద్ధియునగును.

గౌళిపతనయోగములఫలము.

శూల, వజ్రము, వ్యతీపాతము, పరిఘ, వైధృతి, ఈ

యోగంబుల బల్లిపడినేని కష్టముకల్గును. తక్కినయోగంబుల యందు శుభఫలము జరుగును.

గౌళిపతనకరణఫలము.

నాగము, చతుష్పాత్త్రములయందు బల్లిపడినచోఁ జింత కల్గును, భద్రవాకరణమునందు మృత్యువుకల్గును, తక్కినకరణములయందు శుభఫలములు జరుగును.

గౌళిపల్కెడు వారఫలము.

1. ఆదివారమునాఁడు పల్కినగౌళి బ్రాహ్మణజాతియును, బంగరుచాయగలదియును, తూర్పుదిక్కునఁ దలక్రిందుగనుండును. మఱియు నది తూర్పుదిక్కున పల్కినచో శుభవార్త, లాభము గల్గును. ఆగ్నేయదిశయందుఁ బల్కినఁ గాలివిడంబముగఁ గార్యానుకూలంబును, బహువార్తలాభమును, దూరవార్తలాభమునుగల్గును. దక్షిణమునందు అర్థనాశనమును, అశౌచమును, కీడుగల్గును. నిఋరుతియందుఁ గష్టమును, దుష్టవార్తయువచ్చును. పడమటియందు భయంకరకార్యమును, కష్టమువచ్చును. వాయువ్యదిశయందు స్త్రీమూలకంబుగ ధనలాభమగును. ఉత్తరదిశయందు నర్థలాభమును, స్త్రీలదర్శనమును, విద్యాగోష్ఠియునగును. ఈశాన్యమున భూతభయమును, కీడును గల్గును.

2. సోమవారమునాఁడు పల్కినబల్లి క్షత్రియజాతియును, దూతకునెదురుగను, ప్రదక్షిణముగనుండును. మఱియుందూర్పు దిశయందుఁబల్కిన గౌళిఫలమెట్లనఁగ, కలహము, రాజజన విరోధము, రాజుకుహానిగల్గును. ఆగ్నేయమున కడుకష్టంబును, దక్షిణమునధనవ్యయమును, కలహమును, నిఋరుతియందు బంధుదర్శనము, శుభవార్తయు, పడమటయందు స్త్రీసౌఖ్యము, ధనలాభము, వాయువ్యదిశయందు సుభోజనము, ఉత్తరమునఁ బ్రయత్నకార్యానుకూల్యము, ఈశాన్యమున నత్యంతభయము, గొప్పలాభమునుగల్గును.

3. మంగళవారమునాఁడు పల్కినగౌళి వైశ్యజాతి గలదియును, ఆఁడుబల్లితోఁగూడియుండును. మఱియదితూర్పునంబల్కినచో ధనవ్యయమును, మృతవార్తయువచ్చును. ఆగ్నేయమున బంధుదర్శనమును, దక్షిణమున బంధువులకుదుఃఖము, నిఋరుతియందు విషజంతుభయము, పడమట స్త్రీసంభోగము, వాయువ్యమునందు శుభఫలమును, ఉత్తరంబున నర్థలాభంబును, ఈశాన్యమున కృషిలాభము గల్గును. 1466

4. బుధవారమునాఁడు పల్కినగౌళి శూద్రజాతియు, శ్యామలవర్ణముగలదియు, తొమ్మిదిరేఖలుగలదియును నైయుండును. ఇది తూర్పునఁ బల్కినేని భయంకర వార్తవచ్చును.

ఆగ్నేయాన నత్యంతశుభముగల్గును. దక్షిణమునఁ గీడుగల్గును. నిబురుతియందు మృత్యువార్తవచ్చును, లేక - కలహాముగల్గును. పడమట పల్కిన నధికకలహాముగల్గును. వాయువ్యమున వ్యాపారలాభముగలుగును. ఉత్తరంబున వస్తులాభంబుగలుగును. ఈశాన్యమున బంధులాభము, పండ్లుమొదలగునవి లభించును.

5. గురువారమునాఁడు పల్కినగాలి వైశ్యజాతిగలదియును, బంగరు వర్ణముగలదియును, తూఁగుబోతుగనుండునదియును, తూర్పుదిశను బల్కినచో, విద్యాగోష్ఠియును, ఆగ్నేయమున

నర్థలాభమును, దక్షిణమునం బల్కిన పక్షంబున బంధుసన్మానము శుభవార్తయును గల్గును. నిబురుతియందు ననిష్టమును, వాయువ్యమున మృష్టాన్న భోజనంబును, ఉత్తరంబున స్త్రీలాభమును, ఈశాన్యమునఁ గలహంబును, దుఃఖంబునుగల్గును.

6. శుక్రవారమునాఁడు పల్కినగాలి శూద్రజాతియును, తెలుపురంగుగలదియును, గర్భిణియును, మఱియొక గాలితోఁ జేరియుండునదియును నగును. తూర్పుదిక్కునఁ బల్కిన పక్షంబున నత్యంతసౌఖ్యంబును, ఆగ్నేయమునంబల్కినచో శుభవార్తయును, దక్షిణమున బంధుజనదర్శనంబును, నిబురుతియందుఁ గలహంబును, అవుషధవిచారంబును, బంధువులు

వచ్చుటయునగును. పడమట కలహాముగలుగును. వాయువ్యాము సంజుట్టములువచ్చుటయును, ఉత్తరంబున స్త్రీలాభము, భూషణ విక్రయలాభమునుగలుగును. ఈశాన్యాన నసౌఖ్యము గలుగును, మేలునుగలుగును.

7. శనివారమునాఁడు పల్కినగాలి శూద్రజాతియు గలదియును, నల్లని వర్ణముగలదియును, పొడలుగల యొడలుగలదియుననగును. ఈగాలి తూర్పుదిక్కునంబల్కిన మేలుగలుగును. ఆగ్నేయమున సంతోషవార్తయును, దక్షిణాన శత్రుకలహమును, నిఋరుతియందు మేలువార్తవచ్చును. పడమటసద్గోష్ఠి,

పండితజన సందర్శనమును, వాయువ్యమున నర్థలాభమును, ఉత్తరంబున వ్యాపారనష్టంబును, ఈశాన్యంబున మరణ వార్తయును, గీడునుగలుగును.

1. గాలి భూమిమీఁదఁబడి పల్కినచో నత్యంతలాభంబు గలుగును. గాలిపైనుండిపడి గోడకెక్కిగాని స్తంభమున కెక్కిగాని మూఁడుపల్కులు పల్కినచో శీఘ్రింబుగ భూగృహాపశు లాభములుగలుగును.

2. గాలి పైనుండి స్త్రీపురుషులతలలయందుఁబడి పడిగఁబల్కినచో నతిశీఘ్రింబుగ కలహాము, ధనవ్యయము, కారాగృహదర్శనము, రాజభయముగలుగును. మఱియు గాలి మగగాలి

తోఁగూడియుండి పశువులమీఁదఁబడి పల్కినచో నశ్వగజలాభము, లేక రాజసన్మానముగలుగును.

3. గౌళి పైనుండి తినుచుండు పదార్థంబులంబడినేని, ఉపవాసంబును, ఆశౌచకర్మలును, అనాచార ప్రదేశసంచారంబును గలుగును. బాలెంతరాలుగనుండు స్త్రీశిరంబునంబడినచోఁ బుత్త్రినష్టంబును, భర్తకాపదయునుగలుగును.

4. గౌళి స్త్రీపురుషులు స్నానంబుచేయుచుండుసమయాన వారలశిరంబునంబడిన, వారుచేయుకార్యములు చెడిపోయి

ధనమానహాని గలుగును. భుజంబులయందును, బాహువులయందును బడినచో స్వజనహానియుగలుగును. పాదంబులంబడిన ప్రయాణంబుగల్గి కష్టము సంభవించును. కంఠములంబడిన రోగప్రాప్తి, ధనహానిగలుగును.

5. గౌళి క్రిందఁబడి మనుష్యులపైకి నెగఁబ్రాఁకినచో శీఘ్రముగ నపుడు వారు తలంచినకార్యము జయమగును. గోడనుండిగాని, పశువులవీఁపునుండిగాని గౌళి యెగిరి మనుష్యులపైఁబడి కర్చుకున్నయెడల స్త్రీపురుషులకు సంభోగంబును, శుభకార్యమును, ధనలాభమును గలుగును.

⟶ గ్రహాదిశలయందు గౌళిపలికెడు పలుకుల ఫలము. ⟵

రవియందు—

క. తా నలుపుఁ దెలుపు తలపైఁ
బూనిన పనిగాదు చిచ్చు ముచ్చులభయమా
దీనత్వము నెగడును గన
భానునిపైఁ బల్కు గౌళిఫలమిదిగౌరీ. 1

చంద్రునియందు—

క. ఎందుం బోఁదలఁచినపని
ముందుగనై తనకుఁగాక పోరాటముచే

నొందును గార్యముగావున
నిందునిపైఁ బల్కుగౌళి నెఱుఁగితెగౌరీ. 2

కుజునియందు—

క. మంగళునిమీఁదిగౌళికి
నంగంబున మచ్చయుండు నడిగినపని యు
ప్పొంగ నగుంగావున మహి
మంగళుఁబైఁ బల్కుగౌళి మంచిదిగౌరీ. 3

బుధునియందు—

క. తనరంగ బుధునిపైఁ బ
ల్కినగౌళికి మొఱడితోఁక కీడొదగూడుఁ

వినవచ్చుమరణవార్తయు
నెనయఁగ విషబాధగల్గు నెఱుఁగుముగౌరీ. 4

గురునియందు—

క. అరయంగ శ్వేతవర్ణముఁ
బరగుచుఁ గడుహీనమైన వచనంబులతోఁ
దిరుగును గురుపైఁ గీర్తియు
సరవిం దనరారు ధనము సమకురుగౌరీ. 5

శుక్రునియందు—

క. సరగున లాభము గల్గును
సరవిగ నుత్తరమువచ్చు సంగీతముచేఁ
బరమానందము శుభమును
ధర నెసఁగును శుక్రుమీఁదఁ దలపఁగగౌరీ. 6

శనియందు—

క. శనిపైఁ బల్కిన గౌళికిఁ
గన దేహము నల్పుఁ గుంటికాలును దానౕ

ధనలాభముగల్గును శుభ
మును శీఘ్రముగా నెసంగు ముదముగ గౌరీ. 7

శ్రీపరమేశ్వరుండు పార్వతికింజెప్పిన
గాళిశాస్త్రము సంపూర్ణము.

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1–కి రు.	అ.
శ్రీమదాంధ్రభారతము, ఆది సభాపర్వములు,			
1 వ సంపుటము	...	1	12
,, విరాట ఉద్యోగపర్వములు,			
2 వ సంపుటము	...	1	12
తక్కినపర్వములు	అచ్చగుచున్నవి.		
కృష్ణరాయవిజయము, చక్కనికూర్పు	...	0	8

		రు.	అ.
	ప్రతి 1-కి	రు.	అ.
ఉత్తరరామాయణము, కంకంటి. పాపరాజప్రణీతము, చక్కనికూర్పు	...	1	0
డిటో మేలుప్రతి, కాలికోబైండు	...	1	8
భాస్కరరామాయణము, చక్కనికూర్పు	...	2	8
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనికూర్పు.		2	8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో చక్కగముద్రితము	...	0	8
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి	...	1	4
ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇది వఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగనున్నది	...	3	0
డిటో అత్యుత్తమప్రతి, రెండువాల్యములు	...	5	8
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, దళసరికాగితములు చక్కనికూర్పు		2	8
మనుచరిత్ర, సటీక		1	8
ఆముక్తమాల్యద, సటీక,	...	2	8
ప్రభావతీప్రద్యుమ్నము	...	0	8
కళాపూర్ణోదయము, దళసరికాగితములు	...	1	8
రాఘవపాండవీయము, సటీక, చక్కనికూర్పు.	...	1	8

		ప్రతి 1-కి రు.	అ.
ఉత్తరహరివంశము, నాచనసోమనాథకృతము.	...	1	4
అప్పకవీయము, చక్కనికూర్పు, అట్టబైండు	...	1	6
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామశేషము, సాంబనిఘంటువు టీకానుక్రమణికాసహితము, కాలికోబైండు		0	12
సులక్షణసారము, సటీక	...	0	8
శృంగారనైషధము, శ్రీనాథకవిది	...	0	10
నరసభూపాలీయము, అట్టబైండు	...	0	8
విజయవిలాసము, క్రొత్తకూర్పు	...	0	4
రంగారాయచరిత్ర, దిట్టకవి నారాయణకవిప్రణీతము	...	0	8

జైమినిభారతము, అశ్వమేధపర్వము	...	0	12
రామాభ్యుదయము, అయ్యలరాజు రామభద్రకవి	...	1	4
రసికజనమనోభిరామము	...	0	8
నీలాసుందరీపరిణయము	...	0	4
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	...	0	8
రుక్మిణీపరిణయము, కూచిమంచి. తిమ్మకవిది	...	0	6
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి. అబ్బయామాత్యప్రణీతము	...	0	8
రాజశేఖరవిలాసము, కూచిమంచి. తిమ్మకవిది	...	0	8
పంచతంత్రము, నారాయణకవికృతము, క్రొత్తకూర్పు	...	0	12
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము	...	1	4
సారంగధరచరిత్ర, చేమకూర. వేంకటకవికృతము	...	0	8

		ప్రతి 1-కి రు.	అ.
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0	6
గజేంద్రమోక్షము, సటీక, చక్కనికూర్పు	...	0	6
నలోపాఖ్యానము, సటీక, చిన్నసైజు			
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతములోనిది.)	...	0	4
డిటో ,, (గట్టుప్రభుకృతము)	...	0	6
ఆంధ్రశబ్దచింతామణి, సటీక, శుద్ధప్రతి	...	0	6
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రచంద్రాలోకము, సటిప్పణము	...	0	6
ఆంధ్రభాషార్ణవము, చక్కనికూర్పు	...	0	12

వేమనపద్యములు, చక్కనికూర్పు 1200 పద్యములు	...	0	4
డిటో బ్రౌనుదొరగారి యింగ్లీషుతో	...	1	0
ఆంధ్రవచనభాగవతము, ద్వాదశస్కంధములు, శ్రీశతఘంటము వేంకటరంగశాస్త్రికృతము	...	6	8
సప్తమస్కంధము, సటీక, చిన్నసైజు, చక్కనికూర్పు.	...	1	0
శబ్దార్థచంద్రిక, అకారాదినిఘంటువు	...	2	8
శ్రీగురుజాడ, శ్రీరామమూర్తిగారి కవిజీవితములు	...	2	8
పంచతంత్రము, వచనము	...	0	6
అధ్యాత్మరామాయణకీర్తనలు, చక్కనిప్రతి, చిన్నసైజు	...	0	6
ఐవన్హో నవల	...	0	6
మదాలస ,,	...	0	10

		ప్రతి 1-కి రు.	అ.
తారాభాయి, నవల	...	0	12
ఉన్మాదిని ,,	...	0	4
రాధారాణి ,,	...	0	4
ఈసబునీతికథలు, క్రొత్తకూర్పు 1 వ భాగము	...	0	6
డిటో 2 వ భాగము	...	0	8
దక్కనుపూర్వకథలు, శ్రీసీతారామశాస్త్రికృతము	...	1	4
సంస్కృతనాటకకథలు ,, ,,	...	0	12
లార్డుక్లైవు జీవితము	...	0	6
ఆనందమఠ, నవల, నూతనముద్రితము	...	0	12

మాతృశతకము	...	0	1
సుమతిశతకము, సటీక	...	0	2
భాస్కరశతకము ,,	...	0	3
మానసబోధశతకము ,,	...	0	2
దాశరథిశతకము ,,	...	0	4
కుమారీశతకము ,,	...	0	2
కలువాయిశతకము ,,	...	0	2
కవిచౌడప్పశతకము	...	0	2
నృసింహశతకము	...	0	2
చంద్రశేఖరశతకము	...	0	1
రామలింగేశశతకము, అడిదము సూరకవిది	...	0	2

	ప్రతి 1-కి	రు.	అ.
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది	...	0	2
కాళహస్తిశతకము 'సాంబశివామహాప్రభో'	...	0	2
కుక్కుటేశ్వరశతకము, కూచిమంచి. తిమ్మకవిది	...	0	2
దేవకీనందనశతకము	...	0	2
నారాయణశతకము	...	0	2
కృష్ణశతకము	...	0	2
సింహాద్రినారసింహాశతకము	...	0	2
శ్రీమద్రామానుజాచార్యచరిత్ర	...	0	2
శాలివాహనచరిత్ర	...	0	2
దాదాభాయి నౌరోజీచరిత్ర, ప్రతిమతో	...	0	2
సూరతుకాంగ్రెస్సు ఉపన్యాసములు	...	0	1
అనిబిసెంటుచరిత్ర, ప్రతిమతో	...	0	1
శ్రీగైక్వారుగారి ఉపన్యాసములు	...	0	2
బాలగంగాధరతిలకు గారిచరిత్ర, ప్రతిమతో	...	0	2
వివేకానందస్వామిజీవితము, ప్రతిమతో	...	0	1
శ్రీకృష్ణదేవరాయచరిత్ర ,,	...	0	2
నీతిచంద్రిక, చిన్నయసూరిగారిది	...	0	6
స్వామి రామతీర్థజీవితము	...	0	1
భోగినీదండకము, బమ్మెర. పోతరాజప్రణీతము	...	0	1

		ప్రతి 1-కి రు.	అ.
శ్రీశంకరాచార్యచరిత్ర, ప్రతిమతో	...	0	2
రామకృష్ణపరమహంసచరిత్ర ,,	...	0	2

ఇవి మొదలుగాగల సంస్కృతాంధ్రగ్రంథములు అనేకములు మాయొద్ద దొరకును

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

192, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ

చెన్నపురి : వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాల—1914.

END OF
TITLE